## రాష్ట్రంలో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు, ఆ పార్టీ అభ్యర్థి కేంద్ర మంత్రి ఎలా అవుతాడు



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 7, మే 2024




# ఖమ్మంలో కాంగ్రెస్ ప్రభంజనం



**చింతకాని మండల కేంద్రంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..**

చింతకాని సూర్య మేజర్ న్యూస్:
ఖమ్మంలో కాంగ్రెస్ ప్రభంజనం ఖాయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయానికి కాంక్షిస్తూ సోమవారం చింతకాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో మంత్రి పొంగులేటి తో కలసి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోపాటు సిపిఎం సిపిఐ కలసి రావడంతో రాష్ట్రంలోనే ఖమ్మం సహాయం రఘురాం రెడ్డికి అత్యధిక మెజార్టీ రానున్నది అన్నారు గ్రామ స్థాయిలో సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీలు నాయకులు సమన్వయంతో కలిసి ముందుకు వెళ్లాలన్నారు మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో 90 శాతానికి పైగా ఓట్లు కాంగ్రెస్ పార్టీకి నేపథ్యంలో నాయకులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు.

## ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించిన ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న



ఖమ్మం, (సూర్య బ్యూరో):
ఎండ తీవ్రత దృశ్య ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు గాను ఖమ్మంలోని పాత బస్టాండ్ లో సోమవారం కొత్త ఆర్ఓ వాటర్ ప్లాంటు ను ఆర్టీసీ ఆర్ఎం సిహెచ్. వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్ పవిత్ర, డిప్యూటీ రీజనల్ మేనేజర్ మెకానికల్ భవానీ ప్రసాద్,డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోలు ను వేగవంతంగా పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో):
జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో, ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

## పునరుద్ధరించిన విద్యుత్తు సరఫరా





**ఖమ్మం సూర్య ప్రతినిధి:** ఖమ్మంలో ఆదివారం కురిసిన అకాలవర్షం, ఈదురుగాలులు భీభత్సం తో పందిలపల్లి, దంసలా పురం లో నెలకొరిగిన విద్యుత్ స్తంభలను నెలకొల్పి,పడిపోయిన నియత్రికల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా తిరిగి విద్యుత్ సరాఫరా ను పునరుద్ధరించినట్లు సోమవారం విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్ తెలిపారు.పందిలపల్లి, దంసలా పురం లో ఈదురు గాలుల భీభత్సవంలో 33 కెవి టవర్,2 స్తంభాలు పడిపోవడం జరిగిందన్నారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ ప్రభంజనం....



మొదటిపేజీ తరువాయి

అనంతరం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చింతకాని మండల ప్రజలతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో అవినాభావ సంబంధాలు ఉన్నాయని అదేవిధంగా సిపిఐ సిపిఎం పార్టీ నాయకులు మాకు వచ్చేంత సన్నిహితులని ఆయన అన్నారు మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి గుత్తైన చేతి గుర్తుకి ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని అందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు దేశం నుంచి బిజెపికి తరిమి వేయాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించాలని చింతకాని మండల ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమాలలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్యకర్తలు వేల అధిక తరలివచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు పోతినేని సుదర్శన్ సిపిఐ నాయకులు భాగం హేమంతరావు జమ్ముల జితేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అంబటి వెంకటేశ్వర్లు సిపిఎం మండల మడుపల్లి గోపాల్ రావు సిపిఐ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున్ పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోలు ను వేగవంతంగా పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధాన్య కొనుగోలుకు 236 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. 78 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిపినట్లు, ఇప్పటికి 11317.720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. ఎక్కడ, ఏ కేంద్రంలోనూ ధాన్యం నిల్వ ఉండకూడదని, ఎప్పటికప్పుడు రవాణా చేయాలని ఆయన అన్నారు. అకాల వర్షాల పట్ల అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ధాన్యం ఎక్కువగా వచ్చే కేంద్రాలకు ఎక్కువ లారీలు పంపాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎంత ధాన్యం ఉన్నది, కేంద్ర పరిధిలోని గ్రామాల్లో ఎంత మేర ధాన్యం ఉన్నది నివేదిక సమర్పించాలన్నారు. 1840 ట్యాబ్ నమోదులు చేసినట్లు తెలిపారు. పెండింగ్ ట్యాబ్ నమోదులు వెంటనే పూర్తిచేయాలన్నారు. రైస్ మిల్లుల తనిఖీలు చేపట్టి, సిఎంఆర్ ఎంత, ఇతరాలు ఎంతమేర ఉన్నవి చూడాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, ధాన్య కొనుగోళ్ళను పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ దశలోనూ ఆలస్యం చేయకూడదని, కొన్న ధాన్యాన్ని నమోదులు పూర్తి చేసి, వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆయన తెలిపారు. ఓపిఎంఎస్ నమోదులు త్వరితగతిన పూర్తిచేసి, రైతులకు ధాన్యం డబ్బులు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో ఇదే సమయంలో ఎంతమేర సేకరించింది, ఇప్పుడు ఎంత సేకరించింది పరిశీలన చేసి, తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా రవాణా అధికారిణి ఆఫ్రీన్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అదనపు డిఆర్డీవో శిరీష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు, ఆ పార్టీ అభ్యర్థి కేంద్ర మంత్రి ఎలా అవుతాడు

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం /బోనకల్, సూర్య( మేజర్ న్యూస్ ):

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల అనంతరం అడ్రస్ గల్లంతవుతుందని ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి లేదని ఆ పార్టీ అభ్యర్థి ఎలా అవుతాడని మల్లు భట్టి విక్రమార్క బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను సూటిగా ప్రశ్నించారు? సోమవారం మండల కేంద్రమైన బోనకల్లు లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచార సభలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య నువ్వా నేనా అన్నట్టు పోటీ ఉండేదని ఇవాళ కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పార్లమెంటు ఎన్నికల్లో నిలబడ్డారని ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో ఇంకో పార్టీ అభ్యర్థి ఓట్లు అడిగేందుకు స్థాన ఉందా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రశ్నించారు. కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ తో పాటు కూటమికి తెలుగు తమ్ముళ్లు సైతం మద్దతు ఇస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ఒక్క సీటు గెలిచే పరిస్థితి లేదు. ఇవాళ ఏం చూసుకొని ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నాడు, లో గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి కేంద్రంలో మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతయింది. కారు గ్యారేజ్ కి వెళ్ళిందని, స్టీరింగ్ ఒకరు టైర్లు ఒకరు ఊడ తీసుకొని వెళ్ళిపోయారన్నారు. ఇక ఈ రాష్ట్రంలో కారు గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోని ప్రభుత్వాలు ఏ విధంగా అభివృద్ధి చేశాయో భవిష్యత్తులోనూ అదే విధంగా అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఎక్కడో గేట్లు ఎత్తితే కృష్ణమ్మ ఖమ్మం జిల్లా భూములను తడుపుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారానే ఇది సాధ్యమైంది అన్నారు. ఖమ్మం జిల్లా భూములు సస్యశ్యామలం చేసేందుకు మన ప్రియతమ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 1400 కోట్లతో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు చేపడితే, బీఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో 25 వేల కోట్లకు అంచనాలు పెంచారన్నారు. ఇప్పటివరకు ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసి చుక్క నీరు అందించని దుర్మార్గులు బీఆర్ఎస్ పాలకులు అని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ఆధ్వర్యంలో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు పూర్తిచేసి ఖమ్మం జిల్లా రైతుల కాళ్లు కడుగుతామన్నారు. ధనిక రాష్ట్రాన్ని పదేళ్లు బిఆర్ఎస్ పాలకుల చేతిలో పెడితే ఏ ఒక్క నెల మొదటి వారంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేకపోయారు. అదే ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



రెండు నెలల నుంచి ప్రతి నెల మొదటి తేదీనే ఉద్యోగుల ట్యాంక్ ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నామన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు, హాస్టళ్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 69 లక్షల మంది రైతులకు గాను ఇప్పటివరకు 65 లక్షల మందికి రైతుబంధు నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని, ఈరోజు కూడా జమ అయ్యాయన్నారు. మీరు రైతుబంధు మొదలుపెట్టి తొమ్మిది నెలలపాటు వేశారు, మేం ఐదు నెలల లోపే పూర్తి చేస్తుంటే కాంగ్రెస్ వాళ్ల రైతుబంధు ఎవరని బిఆర్ఎస్ నేతలు కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు.

అబద్దాల పునాదులపై పుట్టిన బిఆర్ఎస్ ఇంకా అబద్ధాలు మాట్లాడుతోందని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు బండకేసి బాదిన బుద్ధి రాలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిడుతున్నారన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి పైసా వృధా పోనివ్వకుండా రాష్ట్రంలోని ప్రజలకు పంచుతామని, అందుకే ఆరు గ్యారెంటీలు ప్రకటించాం వాటిని అమలు చేస్తున్నాం అన్నారు. కెసిఆర్ సారు చేసే దోపిడీలు ఆపితే సంక్షేమ పథకాలు అమలు చేస్తాం అని ఎన్నికల ముందు చెప్పాం, అన్నట్టే మీరు గెలిపించారు. అధికారం చేపట్టిన అరగంటలోనే మహిళలకు ఉచిత బస్సు రవాణా, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేస్తున్నామన్నారు. ఈ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఎన్నికల ముందు భద్రాచలంలోని సీతారామస్వామి దేవాలయంలో పూజలు చేసి పినపాకలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశాం. ఈలోపు ఎన్నికల కోడ్ వచ్చింది. 5 లక్షల వ్యయంతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు మొదటి దశలో చేపట్టనున్నాం. ఎస్సీ, ఎస్టీలకు మరో లక్ష ఆరు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించనున్నాం. ఎన్నికల కోడ్ ముగిగానే ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాన్ని చేపడతారన్నారు.

## టీడీపీ నుండి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మే6)మండలం కారేపల్లి,మాధారం గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో టీడీపీ నాయకులు కొల్లి వీరయ్య, కాసాని లక్ష్మినారాయణ, ఎస్‌కె.బందేలీ, గణపారపు శ్రీను, బానోత్ శ్యామ్‌లాల్, బట్టు నర్సయ్య, కారేపల్లికి చెందిన బీఎస్‌పీ జిల్లా నాయకులు ఆదెర్ల రాములు ఉన్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంక్షేమ పథకాలు అర్హులకు అందించటానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పథకాల అమలులో బీఆర్‌ఎస్ నేతలు చేతి వాటం ప్రజల అగ్రహానికి గురైందని, తమ పార్టీ నిష్పక్షపాతంగా అర్హులకు పథకాలు వర్తింపచేస్తాన్నారు. 6 గ్యారంటీలతో పాటు రైతులకు రుణమాఫీకి కట్టుబడి సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. అగష్టు 15 లోపు బీఆర్‌ఎస్ దుకాణం బంద్ కావటం ఖాయమన్నారు.



ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ రాంమ్మూర్తి, మల్లెల నాగేశ్వరరావు, అజ్మీర నరేష్, తొగరు శ్రీను,బానోత్ తదితరులు ఉన్నారు.

### మండల కమిటీ అనుమతితోనే చేరికలు – ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీలో చేరదలుకున్న వివిధ పార్టీల కార్యకర్తలు ఆయా మండల పార్టీ అధ్యక్షులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయానికి రావాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కోరారు. మండల పార్టీ తెలియకుండా పార్టీలో చేర్చుకునేది లేదన్నారు.

## పునరుద్ధరించిన విద్యుత్తు సరఫరా

మొదటిపేజీ తరువాయి

జిల్లా వ్యాప్తంగా 205 విద్యుత్ స్తంభాలు,8 నియంత్రికలు పడిపోయినట్లు గుర్తించినట్లు తెలిపారు.20 లక్షల నష్టం వాటిల్లిందని తెలిపారు.విద్యుత్ సమస్యలు తలెత్తితే 9440811525 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కోరారు.







# ముదిగొండ రోడ్డు షోలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు





## నా ప్రాణం ఉన్నంత వరకూ మీతోనే నేను

## నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజలదే

## ప్రజలకే నా జీవితం అంకితం

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:**

ముదిగొండ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నామ గారు నిర్వహించిన రోడ్డు షోకు ప్రజలు బ్రహ్మ రథం పట్టి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు వారి సేవకే నా జీవితం అంకితం 25 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నా వారి మధ్యలో ఉంటూ వారి సేవే పరమావధిగా పని చేస్తూ అండగా ఉంటున్నానని నామ పేర్కొన్నారు.తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఖమ్మం జిల్లా ప్రజలతోనే మమేకమై ఉంటానని చెప్పారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏకష్టమొచ్చినా కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నానని, అలాగే తనను కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ జిల్లా రైతు బిడ్డను... పిలిస్తే పలుకుతాను 24 గంటలు నా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు వెళ్లి తెలంగాణా, జిల్లా ప్రయోజనాలు కోసం కేంద్రంతో కొట్లాడానని చెప్పారు. రైతు కు అండగా ఉండి,కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పోరాడి, తిప్పి కొట్టానని చెప్పారు.తాను ఎక్కడున్నా తన జిల్లా ప్రజల కోసమే తన ప్రాణం తాపత్రయ పడుతుందని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటున్న తనను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఓటు అడగడానికి వస్తున్న కాంగ్రెస్ వారిని ప్రజలు హామీల పై నిలదీయాలని, ఎందుకు మోసం చేశారో చెప్పాలని గర్జించాలని నామ అన్నారు.ఈ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మచ్చలేని నీతిమంతుడు నామ నాగేశ్వరరావు జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. అజాత శత్రువు నామ అని, ఆయన్ని గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, దుర్గ, బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్న నాయకులు





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి గెలుపే లక్ష్యంగా మధిరలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం చేశారు. సోమవారం మధిర పట్టణంలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మధిర అనేక డివిజన్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు.

# తులం బంగారం తుస్సు మనే.. కళ్యాణ లక్ష్మీ బుస్సు మానే..





**ఖమ్మం , సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి హామీలన్నీ అటకెక్కాయని, తులం బంగారం తుస్సు మనే..కళ్యాణ లక్ష్మీ బుస్సుమానే అని మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు వ్యాఖ్యానించారు.BRS అభ్యర్థి నామా నాగేశ్వర రావు గారి గెలుపును కాంక్షిస్తూ ఖమ్మం నగరంలోని 52, 57, 53వ డివిజన్ గట్టయ్య సెంటర్, 43వ డివిజన్ రేవతి సెంటర్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాలు తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి కేసీఆర్ గారు తెలంగాణ ను సాధించారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిందన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో అన్ని సంక్షేమ పథకాలు గాల్లోకి వదిలిపెట్టారు అని ధ్వజమెత్తారు. అధికారంలో వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా నేటి వరకు పెంచుతామన్న పెన్షన్ పెంచలేదన్నారు.రూ.500 కే గ్యాస్ అన్నారు.. అయ్యిందా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలకే దిక్కులేదు BRS అధికారంలో ఉన్నపుడు అనేక మర్లు చెప్పా.. మీకు ఇష్టమైన సీరియల్ చూడాలంటే కరెంట్ రెప్పపాటున పోదు.. కానీ కాంగ్రెస్ వచ్చాకా మహిళలు ఇంట్లో చూడగలుగుతున్నారా చెప్పాలన్నారు. నాడు కేసీఆర్ గారు ఉన్నపుడు పేద ఆడబిడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయితే ఆడబిడ్డ పుడితే రూ.13వేలు, మగ బిడ్డ పుడితే రూ.12 వేలు ఇచ్చారు.. కేసీఆర్ కిట్ ఇచ్చారు.. మరి ఇప్పుడు ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలన్నారు. నగరంలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ళ క్రింద నగరంలో వాటర్ ట్యాంకర్ లు గల గల తిరిగేవి.. BRS అధికారంలోకి వచ్చిన నాటి నుండి త్రాగునీటి పై ప్రత్యేక ప్రణాళిక చేశామని చెప్పారు. అనతి కాలంలోనే వాటర్ ట్యాంకర్ లు సమూలంగా పారద్రోలి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా త్రాగునీరు ఇచ్చిన ఘనత BRS ప్రభుత్వందే అన్నారు. గడచిన తొమ్మిది ఎండాకాలం లలో ఒక్క వేసవి లో కూడా త్రాగునీటి కొరత రాకుండా చూశామని, ఎన్నడూ వాటర్ ట్యాంకర్ లు నగరంలో సంచరించేవి కాదన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఐదు నెలక్కనే త్రాగునీటి కి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మళ్ళీ ప్రతి రోజూ వాటర్ ట్యాంకర్ లు గల గల తిరుగుతా ఉన్నాయని వివరించారు. అప్పుడు brs ప్రభుత్వం చేసిన పని ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు చేయలపోతుంది..? ఇది మీ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ప్రజల పై ప్రేమ ఉంటే ఇలానే చేస్తారా.. ఇందుకేనా మిమ్మల్ని ప్రజలు నమ్మి ఓట్లు వేసింది.. ప్రజలకు కనీసం త్రాగునీరు కూడా ఇచ్చే దుస్థితి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించి వారు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలు నెరవేరాలంటే BRS అభ్యర్థి నామా నాగేశ్వర రావు ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి BRS అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో BRS టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, పగడాల శ్రీవిద్య, బుర్రి వినయ్ కుమార్, శీలంశెట్టి వీరభద్రం, తాజ్ఉద్దీన్, సూత్రాల శ్రీను, రాములు, సురేష్, సైదా తదితరులు ఉన్నారు.



# కారు గుర్తు ఓటేద్దాం.. నామాను గెలిపిద్దాం.

## మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల13 న జరిగే పోలింగ్ లో కారు గుర్తుపై ఓట్లు వేసి ఖమ్మం బి.ఆర్.ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్ది నామా నాగేశ్వరరావును అత్యదిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య ఓటర్లను ఓట్లు అభ్యర్దించారు. సోమవారం మండల పరిదిలోని కిష్టారం, గౌరిగూడెం, కొత్తూరు, సదాశివునిపాలెం గ్రామలలో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సండ్ర వెంకట వీరయ్య పాల్గొని కారు గుర్తుపై ఓటు వేసి ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరావు గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మొద్దన్నారు. మరోసారి నామ నాగేశ్వరావు ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డా శంకరరావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మందపాటి చెన్నారెడ్డి, మందపాటి ప్రసాద్ రెడ్ది, సాంబశివ రెడ్డి, శివ రాంబాబు, మురళీ కృష్ణ, సీతయ్య, గాంధీ, వాసం శ్రీను, రామకృష్ణ, ఎంపీటీసీ పాలకుర్తి సునీతరాజు, సొసైటీ అధ్యక్షులు మామిడిపల్లి కృష్ణయ్య, కృష్ణయ్య ,కొడిమల్ల అప్పారావు, జవ్వాజి అప్పారావు ,బొంతు నరేంద్ర, నరసింహారావు, శెట్టి మాల నారాయణ, వాడపల్లి అప్పారావు, నక్క రాములు, నక్క సుందరం, మోరంపూడి కృష్ణ ,నరుకుల్ల హరిబాబు, జంగం రమేష్ తదితరులున్నారు.

# మాజీ గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య ఆధ్వర్యంలో రాజేశ్వరపురంలో 50 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

## పార్టీలో చేరిన వారికి అండగా ఉంటాం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు తాజా మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన మొత్తం 50 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు.వీరికి మంత్రి కండువా కప్పి సాదారంగా అహ్వానించారు.మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య, చెరకు అభివృద్ధి మండలి మాజీ డైరెక్టర్ వీరెల్లి నాగరాజు,మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ దండా నరసింహారావు లతో పాటు పలువురు చేరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్,నెల్లూరి భద్రయ్య, గోవిందరావు,మైశా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులుగా సుధాకర్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే6)మండలం కాంగ్రెస్ కిసాన్ ఖేత్ అధ్యక్షులుగా కడియాల సుధాకర్ నియమితుల్కెనారు. దీనికి సంబంధించి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్‌గౌడ్ ఇచ్చిన నియామక పత్రాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ చేతుల మీదిగా అందుకున్నారు. కారేపల్లి మండలం ఎర్రబోడుకు చెందిన కడియాల సుధాకర్ కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తిస్తూ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించారు.కిసాన్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొత్తకమలాపురంకు చెందిన గుత్తా గంగయ్య, కార్యదర్శిగా మొట్లగూడెంకు చెందిన దూడ అర్జున్‌రావు లను నియమితుల్కెనారు.వీరికి మండల కాంగ్రెస్ అధఅయక్షులు తలారి చంద్రప్రకాష్,నాయకులు మేదరి వీరప్రతాఫ్(టోనీ),గుగులోత్ భీముడు, బోడా సె్రాం లు అభినందించారు.

# కాంగ్రెస్‌లోకి భారీ వలసలు

## బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మధిర మున్సిపల్ కౌన్సిలర్లు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తు అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం బోనకల్లు మండలం లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో మధిర మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు కాంగ్రెస్లో చేరారు, వీరందరికీ స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులతో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో జిల్లాలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారటంలో సందేహం లేదు. ఉద్యమ కాలం నుంచి పార్టీకోసం ఎంతో కష్టపడి పనిచేసినప్పటికీ తగిన గుర్తింపు గౌరవం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశం, నామినేటెడ్ పోస్టుల్లో ఛాన్సలభించలేదని అసంతృప్తితో ఉన్న కొందరు నాయకులు అసెంబ్లీ ఎన్నికల ముందే పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు.మరి కొందరు నాయకులు ఇప్పుడు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెబుతున్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పార్టీని వీడుతున్నారు. అభివృద్ధి పనులకు ఫండ్స్ శాంక్షన్ కావాలన్నా, పనులు జరగాలన్నా, ఏదైనా ఇబ్బంది కలిగితే సమస్య పరిష్కారం కావాలన్నా అధికార పార్టీలో ఉంటేనే సాధ్యమవుతుందన్న అభిప్రాయం ప్రజాప్రతినిధులు, నాయకుల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయని భావించి కొందరు నాయకులు బీఆర్ఎస్ నుంచి బయటకు వస్తున్నారు. ఇదే కోవాలో మధిర మున్సిపాలిటీలో కౌన్సిలర్లు వరుసగా మల్లాది వాసు, సవిత దంపతులు మేడికొండ కళ్యాణి, శీలం విద్యాలత , కౌన్సిలర్ ధీరావత్ మాధవి, గద్దల మాధురి, బిఆర్ఎస్ నాయకులు కరివేరి సుధాకర్ గద్దల నాని గూడెల్లి నాగరాజు తదితరులు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్లో చేరారు.

# భారీ వర్షం,ఈదురుగాలులకు భారీ నష్టం

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఖమ్మంలో ఆదివారం కురిసిన భారీ వర్షాలకు, ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు నేలకొరిగాయాయని, యుద్ధప్రాతిపదికన సత్వర చర్యలు తీసుకుంటూ విద్యుత్ సరఫరా ఖమ్మం టౌన్, రూరల్, గ్రామీణ తదితర ప్రాంతాల్లో పునరుద్ధరించామని ఖమ్మం విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేందర్ తెలిపారు. మిగతా చోట్ల సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరిస్తామని ఆయన అన్నారు. విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లిందని, దాదాపు 50 స్తంభాలు, 9 నియంత్రికలు నెలకొరగాయాని, ఇంకా పూర్తి అంచనా వేయలేదని ఆయన తెలిపారు. పందిళ్ళపల్లి లో టవర్ పడిపోయిందని, చింతకాని, నాగులవంచ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అహర్నిశలు విద్యుత్ శాఖ సిబ్బంది పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. నష్టం పెరిగే అవకాశం ఉందని ఎస్ఇ తెలిపారు.

# ఆన్‌లైన్ ట్రేడింగ్ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ,(సూర్య బ్యూరో:)**

పెట్టుబడులు–అధిక లాభాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ ముసుగులో సైబర్ కేటుగాళ్లు వేసే వలలో పడి మోసపోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఇటీవల ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట లక్షల రూపాయలు పైగా మోసపోయానని పలువురు సైబర్‌క్రైమ్ పోలీసు స్టేషన్లలో చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, అప్లికేషన్స్, మెసేజ్ లను నమ్మకూడదని తెలిపారు. ఈ తరహా సైబర్ మోసానికి గురైతే (సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్) వెంటనే 1930కి కాల్ చేయడం లేదా cybercrime.gov.inలో రిపోర్ట్ చేయాలని పెర్కొన్నారు. పార్ట్ టైమ్ జాబ్స్ పేరుతో టాస్క్‌లు పూర్తి చేస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. ఈ విధానంలో తొలుత కొంత మొత్తాన్ని పెట్టి, ఏదైనా టాస్క్ చేయమని చెబుతారు. అది కూడా వీడియోకు లైక్ చేయడం లేదా వాట్సప్, ఇన్‌స్టాలో ఏదైనా అకౌంట్‌ను ఫాలో చేయడం లాంటి సింపుల్ టాస్క్‌లు ఉంటాయి. దీంతో ప్రజలు దీనికి త్వరగా ఆకర్షితులవుతున్నారు. మొదటి డబ్బులు ఇచ్చినట్లే ఇచ్చి, భారీగా పెట్టుబడి పెట్టిస్తారు. తీరా చివరికి మొండి చేయి చూపిస్తారు. కాబట్టి ఇలాంటి పార్ట్ టైమ్ జాబ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

అదేవిధంగా క్రిప్టో కరెన్సీ , ఇంటర్నేషనల్ కంపెనీలో ట్రేడింగ్ లో లాభాలు పొందవచ్చని సైబర్ నేరగాళ్లు వెబ్‌సైట్, అప్లికేషన్స్ ద్వారా బాధితులకు మెసేజ్ చేస్తారు. ముందుగా నిందితులు బాధితుడి ఖాతాలో రూ. 10 వేలు జమచేసి పెట్టుబడి పెట్టాలని సూచిస్తారు. తద్వారా లాభాలు వచ్చేలా చేస్తారు. ఇది నమ్మిన బాధితులు సొంత డబ్బులను భారీగా పెట్టుబడి పెట్టి. వాటి లాభాలు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తే.. లాభం ఎంత వచ్చిందో అంత మొత్తం ఇన్వెస్ట్ చేయాలని నేరగాళ్లు సూచిస్తూ మోసం చేస్తున్నారని, ఇలాంటి లింకులు, మెసేజ్ లకు స్పందించి మోసపోవద్దని సూచించారు.

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న లింగాల రవి..

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.

## అంబేద్కర్ వాదులు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

## లింగాల రవికుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మే 6 ఖమ్మం నగరం కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ జమ్మిమండ వద్ద లింగాల రవికుమార్ నివాసంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాంరెడ్డి ఖమ్మం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ సమక్షంలో లింగాల రవికుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ఎండి జావేద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యకర్తలకు బహుజనులకు విజ్ఞప్తి చేశారు సామాజిక ఉద్యమ నేత అంబేద్కర్ వాది లింగాల రవికుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ సోనియాగాంధీ రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని బిజెపి కులతత్వ మతతత్వ రాజకీయాలకు చరమగీతం పాడాలని భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణకు అంబేద్కర్ వాదులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని లింగాల పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు అమ్ముతోందని అన్నారు దేశంలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి గెలిపించాలని లింగాల కోరారు ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని



స్వర్ణకుమారి సీనియర్ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి బత్తుల బసవ పున్నయ్య అంబేద్కర్ సామాజిక ఉద్యమకారుడు గుంతేటి వీరభద్రం కాంగ్రెస్ నాయకులు నన్నక శ్రీనివాస రావు డివిజన్ అధ్యక్షులు అల్సాద్ రాధాకృష్ణ మైనార్టీ సంఘం నేత ఎస్కే కాసిం బొగ్గవరపు సతీష్ కృష్ణ మోహన్ ఎస్.కె మజీద్, కర్నే రాములు, ఎర్ర గంగాధర్, పాగా యోనా, దాసరి శ్రీనివాస్, బి.రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

<u>**Format C-1**</u>

*(for candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

*(As per the judgment dated 25th September,2018,of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)*

**Name and address of candidate: Shri.Balaram Naik Porika, residing at H.NO.6-1-108/15/34/C, N.G.O.'S COLONY, MAHABUBABAD TOWN MANDAL & DISTRICT-506101.**

Name of political party: **Indian National Conress**

*(Independent candidates should write "Independent" here)*

Name of The Election : **GENERAL ELECTIONS TO THE HOUSE OF THE PEOPLE (LOKSABHA) - 2024 from 16- Mahabubabad (ST) Parliamentary Constituency.**

I,**Balaram Naik Porika**, a candidate for the above mentioned election, declares for public information the following details about my criminal antecedents:

A.PENDING CRIMINAL CASES

| Sl.No. | Name of the court | Case No. and Date | Status of Case (s) | Sections of Acts concerned and brief description of offences |
|---|---|---|---|---|
| 1 | 11th Additional Metropolitan Magistrate. Kukatpally M. M. Court | STCNo.2091/2020 | No Charges Framed | 138/NI Act |
| 2 | 17th Additional Metropolitan Magistrate Court Saidapet-Chennai | CC. No.412/2021 | No Charges Framed | 363,384,385,386,387 and 506(2) of IPC |
| 3 | Principal Judicial First class Magistrate Mahabubabad | CC No.102/2019 | No Charges Framed | 188,341and 149 of IPC |
| 4 | Principal judicial first class magistrate court, Mahabubabad | CC.No. 156/2021 | No Charges Framed | 143,147,149,186,188 AND341 IPC |
| 5 | JFCM EXIMS CASES MANORANJAN COMPLEX, NAMPALLY, Hyderabad | CC.No. 43/2024 | No Charges Framed | 143,145,147,149,120(B),341,336,427,435,152, 153,353 AND 506 OF IPC AND SEC 3 OF PDPP Act |
| 6 | Ghanpur (W), POLICE STATION | FIR No.89/2012 | No Charges Framed | 188 OF IPC |

B.Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court& date(s)of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | **NOT APPLICABLE** | **NOT APPLICABLE** | **NOT APPLICABLE** |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/-BALARAM NAIK PORIKA**

**INDIAN NATIONAL CONGRESS PARTY, 16 – MAHABUBABAD (ST) PARLIAMENTARY CONSTIUENCY ,**

**TELANGANA STATE.**

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు.



దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్ )– ఇటీవల అనారోగ్యంతో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బాదావత్ శంకర నాయక్ మాతృమూర్తి బాదావత్ సక్కు మరణించగా విషయం తెలుసుకున్న జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మహబూబాద్ జిల్లా డోర్నకల్ లోని శంకర్ నాయక్ నివాసానికి సోమవారం చేరుకొని మృతురాలు సక్కు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. జడ్పిటిసి పైడి కి ఎంతో సన్నిహితుడైన మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బాదావత్ శంకర్ నాయక్ ఖమ్మం వైరాలలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి తోపాటు సత్తుపల్లి జ్యుడీషియల్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు,రాయల నాగేశ్వరరావు,లు ఉన్నారు.

## బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించండి

**– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ పిలుపునిచ్చారు. సోమవారం చంద్రగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలు ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలపై అణిచివేత ధోరణి ప్రదర్శించిందని. ముఖ్యంగా మణిపూర్ ఘటన, గుజరాత్ ఘటన, ఢిల్లీలో రైతులపై దాడులు, ఇలా అనేక రైతు, కార్మిక, వ్యతిరేక చట్టాలను ప్రవేశపెట్టి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేశారన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలన్నారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఏం మురళీకృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వరికూటి వెంకట్రావు, కుంజా కృష్ణ, కొండపనేని సత్యనారాయణ, తోలెం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శివపార్వతుల కల్యాణం...





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం మాస శివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు గోత్రనామచనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ, సాయి శర్మ స్వామి వారి కళ్యాణ తంతును సంప్రదాయ, శాస్త్రోక్తంగా, వేదమంత్రోచ్చారణ, వేదమంత్రాలతో జరిపించారు. కళ్యాణం అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని హెచ్ సి ఎస్ కంపెనీ అధికారులు కేశవరాజు- కళావతి, సత్యనారాయణ- రమ, దంపతులు ఏర్పాటు చేశారు గుబ్బల భాస్కర్ రావు వరలక్ష్మి దంపతులు ఆలయ అభివృద్ధికి రూ 5001 ల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయంలో ప్రతి సోమవారం అన్నదానం, మాసశివరాత్రి రోజు స్వామివారి కళ్యాణం, పౌర్ణమి రోజు చండీ హెూమం కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ముందుగా ఆలయ సిబ్బంది 9959108107 ని సంప్రదించాలని కోరారు.

## పానుగంటి సత్యంను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - అనారోగ్యం కారణంగా ఇంటి వద్ద ఉండి విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ రాజకీయ నాయకుడు, సర్పంచ్ ఎంపీపీ పదవులకు వన్నె తెచ్చి మండల ప్రజలకు సేవ చేసిన పానుగంటి సత్యం ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం బాగుపడే వరకు ఇంటిపట్టునే ఉండి పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. తుమ్మల మాటను వేదవకుగా భావించి రాజకీయా జీవితాన్ని గడిపిన పానుగంటి ఆరోగ్య పరిస్థితిని చూసి మంత్రి తుమ్మల తల్లడిల్లు పోయారు. అనారోగ్యం నుండి త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు పగడాల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, కాంగ్రెస్ నాయకులు పోతినేని శ్రీరామ వెంకటరావు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావెల్లి అజయ్ కుమార్, గౌడ సంఘం నాయకులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యార్లగడ్డ భాస్కరరావు ఆశయాలను కొనసాగించాలి



### -సిపిఐ నాయకులు సయ్యద్ సలీం..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - ప్రజా సమస్యల ఉద్యమ నిర్మాత, బడుగుల ఆశ జ్యోతి అమరజీవి యార్లగడ్డ భాస్కర్ రావు ఆశయాలను కొనసాగించాలని నియోజకవర్గ సిపిఐ పార్టీ నాయకులు సయ్యద్ సలీం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కౌన్సిల్ సభ్యుల సమావేశం సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగేళ్ళ ముడి శివకృష్ణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ పార్టీ నియోజకవర్గ నాయకులు సయ్యద్ సలీం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్‌లు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు స్థూపం నిర్మాణం, సంస్మరణ సభ కార్యక్రమాలు, సిపిఐ పార్టీ గ్రామ శాఖలలో సంతాప సభలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి అమరులైన యార్లగడ్డ భాస్కరరావు ఆశయాలను సిపిఐ పార్టీ ప్రతి కార్యకర్త సాధించాలని కోరారు. ఈ క్రమంలోనే మండల పార్టీకి జిల్లా పార్టీ నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పార్టీని నమ్ముకొని పయనిస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సుంకుపాక ధర్మ, సహాయక కార్యదర్శి బత్తుల సాయి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూకలకుంట సత్యనారాయణ, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజవాడ రాము, నల్లా ప్రసాద్ , మహిళా సంఘం నాయకురాలు షేక్ జాన్ బీ. తుపాకుల శాంతి, నక్కా నాగమణి, తిరుపతమ్మ, గాజు బోయిన కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ మాతృమూర్తి కి నివాళులర్పించిన శ్రీదేవి



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర మాజీ మంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేస్తున్న పో రిక బలరాం నాయక్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి హనుమకొండలోని నాయక్ ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఈ నెల 9న సిపిఐ(ఎం) నేతృత్వంలో ఎన్నికల శంఖారావసభ

### -హాజరుకానున్న తుమ్మల, తమ్మినేని -బలరాం నాయక్, పోతినేని..




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం కాంక్షిస్తూ సిపిఐఎం నేతృత్వంలో ఈ నెల 9న భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డు లో ఉన్న వీరభద్ర ఫంక్షన్ హాల్ లో జరగనున్న భద్రాచలం పినపాక నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం భద్రాచల పట్టణంలో గల చందర్రావు భవనలో జరిగిన పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదాన్ని నివారించేందుకు బిజెపి పార్టీని ఓడించేందుకు ఇండియా బ్లాక్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం సిపిఐఎం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. మహబూబాద్ పార్లమెంట్ పరిధిలోని పినపాక భద్రాచలం నియోజకవర్గం పార్టీ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై కార్య చరణ రూపొందిస్తున్నామని అన్నారు. ఈ జనరల్ బాడీ సమావేశానికి సిపిఐ ఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినే సుదర్శన్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, డిసిసి జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య లు హాజరై ఐక్య కార్యచరణ రూపొందిస్తారని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో సిపిఐఎం కాంగ్రెస్ కలిసి ముందుకు వెళు తూ మౌబాద్ పార్లమెంటు స్థానంలో అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, భీమవరపు వెంకటరెడ్డి, ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం

### -డిసిఎం చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - దేశంలో సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలపాలని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డు బొల్లోరిగూడెంలోని వివిధ పార్టీలకు చెందిన ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం స్థానిక పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్తగా చేరిన వారికి కొత్వాల కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కోరగట్టు వెంకటనారాయణ నాయకత్వంలో రాజేష్, లింగాల రవి, గోపాల్, లక్ష్మణ్, మల్లి, శ్రీను, సాయి లతోపాటు 45 కుటుంబాలకు చెందిన వారు కొత్వాల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు పార్టీకి ఆకర్షితులవుతున్నారన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ఆశయమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్ డిఎం కో-ఆర్డినేటర్ బద్ది కిషోర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, అడ్వకేట్ శివారెడ్డి, నాయకులూ భువన సుందర్ రెడ్డి, యర్రంశెట్టి మధు, కాపర్తి వెంకటాచారి, హెచ్ మధు, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# ఇండియా కూటమి మహబూబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగెలుపు కై ప్రచారం




**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)** – ఇండియా కూటమి అభ్యర్థి గా సిపిఎం ,సిపిఐ పార్టీలు బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బాలరాం నాయక్ గెలుపు కై భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తో కలసి భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీ తో పాటు పలు కాలనీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రంథాలయ మాజీ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు వామపక్ష పార్టీల నాయకులతో కలసి పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపుకై ఇంటింటికి వెళ్లి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు ప్రసంగించారు. మతోన్మాద రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ బిజెపి అని, మతోన్మాద పార్టీలకు మన్యంలో మనుగడలేదని భావితరాల దేశ పౌరులు ప్రశాంతమైన జీవితం కొనసాగించాలంటే దేశంలో బిజెపి పార్టీని తరిమికొట్టాలని వామపక్షాలు బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ గత పది ఏళ్లలో ఎంపీలుగా ఉన్న ఇద్దరు కూడా భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోకుండా, చుట్టం చూపుగా ఇక్కడికి వస్తూ పోతూ ఉండేవారని, అలాంటి బాధ్యత లేని వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో వామపక్షాలు మిత్రపక్ష ఇండియా కూటమి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు వస్తున్నటువంటి పోరిక బలరాం నాయక్ గతంలో కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం నియోజకవర్గంలో కేంద్రం ద్వారా నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇక్కడ చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. మన కోసం పనిచేసి, మన ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపించగల సత్తా ఉన్న నాయకుడు బలరాం నాయక్ ఈనెల 13వ తారీకున జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవీఎం ప్యాడ్ పై నాలుగో నెంబర్ లో ఉన్న హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు. సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత రాజకీయాలకు కేంద్ర బిందువు అయినటువంటి బిజెపి పార్టీకి మన్యంలో మనుగడలేదని, కేవలం మతవిద్వేషాలను రెచ్చగొడుతూ, రాజకీయ స్వాలభం కోసం మతాల పరంగా ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయం చేసే వారికి కాలం చెల్లిందనీ, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి బలరాం నాయక్ సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నామని, నియోజకవర్గ ప్రజలందరూ కూడా బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి పదేళ్లపాటు అధికారంలో ఉండి మత విద్వేషాలను రెచ్చగొడుతూ, హింసాత్మక చర్యలకు పాల్పడుతూ , స్త్రీలపై అఘాయిత్యాలను కొనసాగిస్తూ పాలన చేస్తున్నారే తప్ప, ప్రజా క్షేమం అభివృద్ధి సంక్షేమం పాలన గురించి, యువతకు ఉద్యోగా కల్పన గురించి ఏ రోజు కూడా కేంద్రంలో ఉన్న బిజెపి ఆలోచన చేయలేకపోయిందని విమర్శించారు. దేశంలో మోదీ ప్రధానమంత్రిగా అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారని, ఇలాంటి వికృత పాలన కొనసాగించే బిజెపిని మూడవసారి అధికారంలోకి రాకుండా చేసేందుకే దేశ ప్రజల శ్రేయస్సు కోరుతూ దేశ సమగ్రతను కాపాడేందుకు ఇండియా కూటం ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాల నర్సారెడ్డి , బండారు శరత్ ,సిపిఐ నాయకులు నాయుడు ,రామారావు, అన్నెం రామిరెడ్డి, దుద్దుకూరు సాయిబాబా, తాండ్ర నరసింహారావు, ఇందుల రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి, కట్ట కళ్యాణి, రూప దేవి, పద్మప్రియ , కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, ఇతర ఖర్చులకు ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలి

**-ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి.**
**-సాధారణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తనిఖీలు నిర్వహించాలి..**
**-జిల్లా కలెక్టర్ ప్రియాంక అల..**





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల ద్వారా ఇప్పటివరకు నగదును ఎంతవరకు సీజ్ చేశారు, ఎంత రిలీజ్ చేశారు ,రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలను వీడియో సర్వే లైన్స్ టీం సభ్యులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రతి ఖర్చులను రికార్డు చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం భద్రాచలం ఆర్డిఓ కార్యాలయం లోని ఎన్నికల అకౌంటింగ్ టీమ్ ఆఫీసును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎక్స్పెండిచర్ రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు నగదు ఎంత సీజ్ చేశారు, ఎంత రిలీజ్ చేశారు అనే వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, ప్రచార ఖర్చులు, ఇతర ఖర్చులకు సంబంధించి ప్రత్యేక రిజిష్టర్ను మెయింటనెన్స్ చేయాలన్నారు. అనుమతి తీసుకున్నవాహనాలకంటే ఎక్కువ వాహనాలు ఉన్నట్లయితే వాటి అనుమతిని రద్దు చేయాలన్నారు. ఒక్కరు తీసుకున్న వాహనాన్ని వేరే అభ్యర్థి వినియోగించరాదన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో జారీ అయ్యే ఎన్నికల ప్రకటనలను రేట్ల ఆధారంగా అభ్యర్థి ఖర్చులో జమ చేయాలన్నారు. అన్ని చెక్ పోస్ట్ లు వద్ద నిశితంగా పరిశీలన చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో అకౌంటింగ్ బృందాలు ఫ్లయింగ్ స్క్వాడ్, వివిఎస్టి, ఎస్ఎస్టి, బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని, సెలవు దినాల్లో కూడా నిఘా పెంచాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు ప్రతీ వాహనాన్ని వీడియోగ్రఫీతో తనిఖీ నిర్వహించాలని, వాహనాల తనిఖీ, జప్తు చేసినటువంటి నగదు, ఇతర సమాచారానికి సంబంధించిన రికార్డు సమాచారాన్ని, నిర్దిష్ట ఫార్మాట్ లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా పంపించాలని అధికారులకు సూచించారు. జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలన్నారు. రాత్రి సమయాలల్లో పలు జాగ్రత్తలతో తనిఖీలు నిర్వహించాల్సిందిగా బృంద సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఆర్ఓ, ఆర్టీవో దామోదరరావు, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వేల్పుల శ్రీనివాస్, అకౌంటింగ్ టీం సభ్యులు రాజు, వివిటి టీం సభ్యులు, ఫ్లయింగ్ స్పెడ్స్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ బలపరచిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – సీపీఐ, మిత్రపక్షాలు బలపరిచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం సీపీఐ అధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వంనికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్దాంగా ఉన్నారని అన్నారు. పదేళ్ల మోడీపాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందన్నారు. కులాలు, మతాలమధ్య చిచ్చుపెడుతూ పబ్బం కదుపుతున్నారన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, దేశంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మోడీని గద్దెదింపే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలని, ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మోడీ పాలనలో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని, బిజెపి పాలిత, ఎన్డీఏ అనుకూల రాష్ట్రాలకు దోచిపెడుతూ తెలంగాణ పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. రాజ్యాంగ పరమైన పాలన సాగాలి కానీ సొంత ఎజెండాను ప్రజలపై రుద్ది పరిపాలిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దేశంలో ధరలు నానాటికీ పైపైకి పోతున్నాయని, వాటిని అదుపుచేయడంలో మోడి విఫలమయ్యారన్నారు. జూన్ 4వ తారీఖున ఇండియా కూటమి అధికారం చేపట్టబోతుందని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురామ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, వీ పద్మజ, శనగారపు శ్రీనివాసరావు, కోటి నాగేశ్వరరావు, నరహరి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, పాషా, సురేష్, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు సి కె నాగార్జున కూతురు అల్లుడును, ఆశీర్వదించిన మంత్రి తుమ్మల

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) ఇటీవల వివాహం జరుపుకున్న సీనియర్ పాత్రికేయులు సీకే నాగార్జున కూతురు వరలక్ష్మి అల్లుడు కోటేశ్వరరావు నూతన దంపతులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం మండల కేంద్రంలో ఉన్న సి కె నాగార్జున నివాసంలో అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వివాహం జరిగిన సమయంలో మంత్రి తుమ్మల అందుబాటులో లేకపోవడంతో సుదీర్ఘకాలంగా ఆయన అభిమానిగా ఉన్న సి కె నాగార్జున పై ఉన్న అభిమానంతో నాగార్జున ఏకైక కుమార్తె వరలక్ష్మి దంపతులను నిండు మనసుతో అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం సి కె కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాసగాని నాగప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్చుతారావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి.సత్యనారాయణకాంగ్రెస్ నాయకులు పోతినేని రామ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్‌యస్ అభ్యర్థి నామ నాగేశ్వరావు తోనే అభివృద్ధి సాధ్యం..

**-దిశా కమిటీ జిల్లా సభ్యులు గారపాటి సూర్యనారాయణ..**







**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – ఈనెల 13వ తేదీన జరుగునున్న పార్లమెంట్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపిస్తేనే జిల్లా అభివృద్ధి అభివృద్ధి సాధ్యమవుతుందని దిశా కమిటీ జిల్లా సభ్యులు, ఫీడ్ దా నీటి సంస్థ చైర్మన్ గారపాటి సూర్యనారాయణ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో ఆయన సూర్య పత్రిక విలేఖరితో ఆయన మాట్లాడుతూ పేదవారి కష్టసుఖాలలో తోడుండి ఆపదలో అక్కున చేర్చుకునే మహా నాయకుడు ఎంపీ నామా నాగేశ్వరరావు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పోరాడి ఉపాధి హామీ నిధులను మంజూరు చేయించి మండలంలోని మారుమూల ప్రాంతాలను, పల్లె గ్రామాలలో సైతం సీసీ రోడ్లను ఉపయోగించిన ఘనత నామా.కు దక్కుతుందన్నారు. అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కోట్ల రూపాయల నిధులను ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేయించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఆయన పార్లమెంటు సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సూర్యాపేట నుంచి రాజమండ్రి కి వెళ్లే రహదారిని నేషనల్ హైవేగా తీర్చిదిద్దిన ఘనత ఎంపీ నామా నాగేశ్వరరావు ఉందన్నారు. అంతేకాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను దూర ప్రాంతాలకు ఉన్నతమైన, అత్యవసర చికిత్స కోసం తీసుకెళ్లడానికి అంబులెన్స్ లను ఏర్పాటు చేసి వాహనంలోనే చికిత్స అందించేలా అన్ని వసతులు నువ్వు ఏర్పాటుచేసిన ఎంపీ నామా నాగేశ్వరరావును రానున్న ఎన్నికలలో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ దిశలోనే ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నుండి విశాఖపట్నం వరకు ప్రత్యేక రైలు మార్గము ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు, వికలాంగుల విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసి విద్యార్థులను ఆదుకున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న క్షేత్రస్థాయి రైతు సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం పార్లమెంటు సమావేశాలలో ఈ ప్రాంత సమస్యలపై గళం విప్పారని అన్నారు. ఈనెల 13వ తేదీన జరుగునున్న పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి జిల్లా ప్రజల భవిష్యత్తు కోసం బి ఆర్ ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# పిఐలో చేరిన 17వ వార్డు కౌన్సిలర్, పలువురు మాజీ కౌన్సిలర్లు

**-వివిధ పార్టీల నుంచి మరో 170 కుటుంబాలు సిపిఐలో చేరిక**
**-సేవల ఫలితమే నియోజకవర్గంలో సిపిఐకి జనాదరణ**
**-'ట్రిపుల్ ఆర్'కు లక్ష మెజారిటీ అందించే దిశగా ప్రణాళిక**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన 17వ వార్డు కౌన్సిలర్ గుమ్మడి కళ్యాణి, పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు పురుషోత్తం, శ్రీ సత్య, నాగేశ్వర్ రావు, పీకే కృష్ణ, సీతక్క తదితర ముఖ్యులతోపాటు వివిధపార్టీల నుంచి 170 కుటుంబాలు సోమవారం కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఎన్నికలతో నిమిత్తం లేకుండా అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉండేది సిపిఐ ఒక్కటేనన్నారు, ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే కొత్తగూడెం నియూజకవర్గంలో ప్రజాదరన పెరుగుతోందని అన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా మరింత సేవలు అందిస్తామని, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిస్కారం చూపుతామన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతుతో ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న రామసహాయం రఘురాం రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని, కొత్తగూడెం నియోజకవర్గం నుంచి లక్షకు పైగా మెజార్టీ అందించే దిశగా ప్రణాళికలు రూపొందించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణ చారి, పిడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7న సీపీఎం పార్టీ ఇల్లందు విస్తృత స్థాయి సమావేశం



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగంగా మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హస్తం గుర్తుపై ఓటేసి అత్యంతభారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఎం పార్టీ పార్లమెంట్ ఎన్నికల ఇల్లందు ఇంచార్జ్ ,ఖమ్మం సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక ఏలూరు భవన్లో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం పార్టీ పోటీచేస్తున్న బోనగిరి పార్లమెంట్ మినహా మిగిలిన 16 పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ నిర్ణయంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించదానికి సీపీఎం పార్టీ ఇల్లందు విస్తృత స్థాయి సమావేశం మంగళ వారం మే 7న ఇల్లందు సీపీఎం పార్టీ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు ఈ సభలో సీపీఎం పార్టీ భద్రాద్రి జిల్లా పార్టీ కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారనీ ఆయన తెలిపారు. ఈ సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ సభ్యులు ,ప్రజా సంఘాల నాయకులు,సానుభూతి పరులు హాజరు కావాలని పులుపు నిచ్చారు. బలరాం నాయక్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి భారీ మెజారిటీ వచ్చే లాగ ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసే విధంగా రేపు జరిగే సభలో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్థామని ఆయన అన్నారు. కార్మిక, కర్షక వ్యతిరేక బీజేపీ,అవినీతి కర బిఆర్ఎస్‌లను చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి,రేపాకుల శ్రీనివాస్, ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు రోడ్ షో.





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచలో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు రోడ్ షో ను ఘనంగా నిర్వహించారు. దమ్మపేట సెంటర్ ,పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నుండి నటరాజ్ సెంటర్, మార్కెట్ వరకు జరిగిన ప్రచారంలో పాల్గొని మండలంలోని ప్రజలను కలిసి ఒక్కసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. మార్కెట్ ఏరియా లో విధివిదినా తిరిగి, చిరు వ్యాపారులను కలిసి బీజేపీ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, మిగతా పార్టీ నాయకులు గెలిస్తే కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలు మీకు అందించడానికి నిర్లక్ష్యం వహిస్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ కుటుంబాలకు మాత్రమే లబ్ది చేకూర్చుకునేలా పనిచేస్తుంటే, కేంద్రంలోని బీజేపీ సర్కార్ మాత్రం భవిష్యత్తు తరాల బాగు కోసం పనిచేస్తుందని అన్నారు.తన కంఠం లో ప్రాణం ఉండగా రాజ్యాంగాన్ని, రిజర్వేషన్ లు మార్చనని నరేంద్రమోదీ చెప్తున్నారని కూటమి నాయకుల మాయ మాటలు నమ్మొద్దన్నారు. ఇతర పార్టీలు, ఎన్ని కూటములు వచ్చిన కేంద్రంలో నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి కాబోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ , పాల్వంచ పట్టణ అధ్యక్షుడు ,రాపాక రమేష్ గారు, జిల్లా అధికార ప్రతినిధి పోలిశెట్టి వెంకటేశ్వర్లు, బుడగన్ రవికుమార్ ,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడుగంధం నాగేంద్ర ప్రసాద్, ఎస్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రవి నాయక్, ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కటికలు రంజిత్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి గంగపురి దుర్గాప్రసాద్, అలువల సందీప్ తదితరులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి గెలుపుకోసం విస్తృత ప్రచారం

కొత్తగూడెంఅర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– : మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు బత్తిని రాజశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం రామవరం ప్రధాన సెంటర్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. పదేళ్ల పాలనలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ బీజేపీ రాజకీయాలు చేస్తుందని, స్వేచ్ఛ స్వతంత్రాలతో జీవించాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అన్నారు.



# నా ప్రాణం ఉన్నంత వరకూ మీతోనే నేను

**-నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజలదే**
**-ప్రజలకే నా జీవితం అంకితం, -అజాత శత్రువు నామ**
**-ముదిగొండ రోడ్డు షోలో. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, తాతా మధు, లింగాల కమలరాజు, కొండబాల కోటేశ్వరరావు**

**సూర్య మేజర్ న్యూస్ః-**

కార్యకర్తలే దిశా నిర్దేశకులు... వారి ఆశీస్సులు..ప్రజల దీవెనలతో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అద్భుత విజయంతో చరిత్ర తిరగ రాయబోతున్నామని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముదిగొండ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నామ గారు నిర్వహించిన రోడ్డు షోకు ప్రజలు బ్రహ్మ రథం పట్టి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు... వారి సేవకే నా జీవితం అంకితం...25 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నా... వారి మధ్యలో ఉంటూ వారి సేవే పరమావధిగా పని చేస్తూ అండగా ఉంటున్నానని నామ పేర్కొన్నారు.తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఖమ్మం జిల్లా ప్రజలతోనే మమేకమై ఉంటానని చెప్పారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏకష్టమొచ్చినా కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నానని, అలాగే తనను కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ జిల్లా రైతు బిడ్డను... పిలిస్తే పలుకుతాను...24 గంటలు నా ఇంటి






తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు వెళ్లి తెలంగాణా, జిల్లా ప్రయోజనాలు కోసం కేంద్రంతో కొట్లాడానని చెప్పారు. రైతు కు అండగా ఉండి,కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పోరాడి, తిప్పి కొట్టానని చెప్పారు.తాను ఎక్కడున్నా తన జిల్లా ప్రజల కోసమే తన ప్రాణం తాపత్రయ పడుతుందని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటున్న తనను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానని





చెప్పారు. ఓటు అడగడానికి వస్తున్న కాంగ్రెస్ వారిని ప్రజలు హామీల పై నిలదీయాలని, ఎందుకు మోసం చేశారో చెప్పాలని గర్జించాలని నామ అన్నారు.ఈ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మచ్చలేని నీతిమంతుడు నామ నాగేశ్వరరావు జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. అజాత శత్రువు నామ అని, ఆయన్ని గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, దుర్గ, బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నా తొలి ఓటు రైతు బిడ్డ నామాకే...

**-రాజకీయాల్లో నామ లాంటి నాయకుడు ఉండాలి**
**-సత్తా ఉన్న నాయకుడు నామ**
**-లా విద్యార్థి సాయి నిఖిల మనోగతం**

**ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్ః-**

ప్రజా నాయకులు... ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత... రైతుబిడ్డ... ఎంపీ నామ నాగేశ్వరరావు కే తన తొలి ఓటు వేసి తన మద్దతు తెలియజేస్తానని.. న్యాయవాద విద్యార్థి తోటకూరి సాయి నిఖిల అన్నారు. తొలిసారి ఓటు వేసే అవకాశం దక్కించుకున్న లా స్టూడెంట్ సాయి నిఖిల సోమవారం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావును ఆయన స్వగృహంలో కలిసి ఆయనకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. రాజకీయాలలో నామ లాంటి వ్యక్తి ఉండాలని అమె అన్నారు. మూడోసారి పార్లమెంట్ లో నామ అడుగు పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అందుకోసమే టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు తన మద్దతు తెలియ జేస్తున్నానని ఆమె తెలిపారు.



తెలంగాణా ప్రయోజనాలు, ఖమ్మం జిల్లా ప్రయోజనాలు నెరవేర్చడం లో నామ కృషి అనిర్వచనీయమైందన్నారు. జిల్లా సమస్యలపై పార్లమెంట్ లో మాట్లాడే ధైర్యం, సత్తా ఉన్న నాయకుడు నామ అని అన్నారు. నామ లాంటి ఉత్తమ పార్లమెంటేరియన్ పార్లమెంట్ లో ఉంటేనే జిల్లా ప్రజలకు గౌరవమని చెప్పారు. నామతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా శాలువాతో నామను సన్మానించి, అభిమానం చాటుకున్నారు సాయి నిఖిల... ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గొల్లపూడి రామారావు,లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# ప్రజల మనిషి నామ

**- అభివృద్ధి ప్రదాతకే మా ఓటు : ఓటర్లు**
**- నామ గళం టీవీలో చూశాం..**
**- ఖమ్మం వీడియోస్ కాలనీ, గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కుమారులు నామ పృథ్వీ తేజ, నామ భవ్య తేజ, నామ సాయిరాం ఎన్నికల ప్రచారం**








**ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్ః-**

ఎప్పుడూ ప్రజల కోసం పరితపించే నాయకుడు నామ నాగేశ్వరరావు అని, ఆయన గెలిస్తేనే ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కుమారులు నామ పృద్వి తేజ, నామ భవ్య తేజ , నామ సాయిరాం పేర్కొన్నారు. నామ విజయాన్ని కాంక్షిస్తూ వారు సోమవారం ఖమ్మంలోని వీడియోస్ కాలనీ , గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి నామ గురించి వివరించి ఓట్లు అభ్యర్ధించగా ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఖచ్చితంగా అభివృద్ధి ప్రదాత నామకే ఓటు వేస్తామని ఓటర్లు చెప్పడం విశేషం. నామ ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ధారాళంగా మాట్లాడం టీవీ లో చూశామని, ఆయన పనితనం గురించి మాకు బాగా తెలుసని చెప్పారు. నామకే మా ఓటు వేస్తామని ఓటర్లు చెప్పడం గమనార్హం.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వలరాజు , జిల్లా మైనార్టీ నాయకులు తాజుద్దీన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్తర్ మహారాజుకు ఖమ్మం బీజేపీ నేతల ఘన స్వాగతం

**సూర్య మేజర్ న్యూస్ః-**

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారి ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన బస్తర్ మహారాజు, కాకతీయ వంశ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ కు జిల్లా బీజేపీ నేతలు సోమవారం రాత్రి ఘన స్వాగతం పలికారు. ఒక ప్రైవేటు విడిదిలో బస చేసిన మహారాజు ను జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ నేతృత్వంలోని నేతల బృందం మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించింది. బీజేపీ విజయం కోసం బిజీ షెడ్యూల్ లోనూ ఖమ్మం వచ్చినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తన ఆత్మీయ మిత్రుడు, సేవా తత్పరుడు అయిన వినోద్ రావు విజయం కోసం శ్రమిస్తున్నందుకు మహారాజు వారిని అభినందించారు. మహారాజును సత్కరించిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉప్పల శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రాష్ట్ర మహిళా మోర్చ లీగల్ సెల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, ఖమ్మం పట్టణ మండల అధ్యక్షులు, కుమిలి శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ గుప్త, %దీజీవీ% జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల భద్రం, పట్టణ ప్రధాన కార్యదర్శులు దీకొండ శ్యామ్ సుందర్, అంకతి పాపారావు, శాసనాల సాయిరాం, బోయినపల్లి సురేష్. ఉన్నారు.







## బస్తర్ మహారాజుకు ఖమ్మం బీజేపీ నేతల ఘన స్వాగతం



**ఖమ్మం సూర్య ప్రతినిధి..**

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన బస్తర్ మహారాజు, కాకతీయ వంశ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ కు జిల్లా బీజేపీ నేతలు సోమవారం రాత్రి ఘన స్వాగతం పలికారు. ఒక ప్రైవేటు విడిదిలో బసచేసిన మహారాజు ను జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ నేతృత్వంలోని నేతల బృందం మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించింది. బీజేపీ విజయం కోసం బిజీ షెడ్యూల్ లోనూ ఖమ్మం వచ్చినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తన ఆత్మీయ మిత్రుడు, సేవా తత్పరుడు అయిన వినోద్ రావు విజయం కోసం శ్రమిస్తున్నందుకు మహారాజు వారిని అభినందించారు. మహారాజును సత్కరించిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉప్పల శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రాష్ట్ర మహిళా మోర్చ లీగల్ సెల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, ఖమ్మం పట్టణ మండల అధ్యక్షులు, కుమిలి శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ గుప్త, బిజెవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల భద్రం, పట్టణ ప్రధాన కార్యదర్శులు దీకొండ శ్యామ్ సుందర్, అంకతి పాపారావు, శాసనాల సాయిరాం, బోయినపల్లి సురేష్. తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

### - ప్రసాద్ హైట్స్ అసోసియేషన్ సమ్మేళనంలో రఘురాం రెడ్డి







**ఖమ్మం:సూర్య ప్రతినిధి..**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదపుటంచున పడిందని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. నగరంలోని ప్రసాద్ హైట్స్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ.. రాములోరు, అయోధ్య అంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టడం బాధాకరమన్నారు. కేంద్రం గ్యాస్, పెట్రోలు, డీజీల్ ఇతర నిత్యావసర ధరలన్నీ విపరీతంగా పెంచి సామాన్యులను ఇబ్బంది పెడుతోందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, అసోసియేషన్ నుంచి కిలారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర వినోద్ రావు ప్రచారం కోసం కాకతీయ వంశ రాజు రాక

### -కూసుమంచి గణపేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు
### -మోడీ జీతో వెంటనే మాట్లాడతా
### -వినోద్ రావు విజయంతో ఖమ్మం అభివృద్ధి



**ఖమ్మం సూర్య ప్రతినిధి..**

ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తరపున ప్రచారంలో పాల్గొనేందుకు మాజీ మంత్రి, కాకతీయ సామ్రాజ్య వారసుడు, బస్తర్ రాజు కమల్ చంద్ర భంజ్ దేవ్ కాకతీయ సోమవారం నాడు వచ్చారు. ఛత్తీస్ గడ్ నుంచి విమానంలో హైదరాబాద్ వచ్చిన ఆయన నేరుగా పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లోని కూసుమంచి లో 12 వ శతాబ్దిలో కాకతీయులు నిర్మించిన శ్రీ.శ్రీ శ్రీ గణపేశ్వర ఆలయాన్ని సందర్శించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తన పూర్వీకులు గణపతి దేవుడు కాలంలో నిర్మాణం జరిగి ప్రస్తుతం పునరుద్ధరణ అవసరమైన ఆలయాన్ని ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ – తన పూర్వీకులు నిర్మించిన ఆలయంలో ప్రార్థనలు జరపడం హృదయానందం కలిగించిందన్నారు. ఆలయ అర్చకుడు కోరిన ప్రకారం తాను ఆలయం విషయంలో శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ పునరుద్ధరణ గురించి సత్వరమే ప్రధాన మంత్రి మోడీ దృష్టికి తీసుకు వస్తానన్నారు. తన ఆత్మీయ మిత్రుడు, విద్యావంతుడు, సౌమ్యుడు, సేవా రంగంలో విశేష అనుభవం ఉన్న తాండ్ర వినోద్ రావు విజయం కోసం తాను ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చదువుకున్న మహారాజ్ కమల్ జీ ఛత్తీస్గఢ్ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడడంతో కీలకపాత్ర పోషించారు. మోడీ జీ, అమిత్ షా జీ తదితర నేతలకు ఆయన ప్రియ మిత్రుడు. మోడీ జీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని, ఈ సారి ఖమ్మంలో కమల వికాసం ఖాయమని తనను ఆహ్వానించడానికి వచ్చిన నేతలను, కార్యకర్తలను చూస్తే అర్థమయ్యింది ఆయన చెప్పారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి ఈ ప్రాంతాన్ని పాలించిన కాకతీయ వంశ వారసుడిగా తన వంతు కృషిచేస్తానని ఆయన తెలిపారు.

## కేసీఆర్ తప్పిదాలతోనే నేడు నీటి కష్టాలు

### -గత ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా ఇంకా తీరు మారలే..
### -రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి,-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
### -బీఆర్ఎస్, బీజేపీ లకు ఈసారి బుద్ధి చెప్పాలి
### -కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. ముమ్మర ప్రచారం









**చింతకాని/ముదిగొండ:**సూర్య ప్రతినిధి..

నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన తప్పిదాలతోనే నేడు సామాన్య ప్రజలు, రైతులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మధిర నియోజకవర్గం లోని చింతకాని, ముదిగొండ మండల కేంద్రాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ప్రధాన సెంటర్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వచ్చింది కష్టాలు వచ్చాయని ఆయన అంటున్నారని.. రైతులకు ఇబ్బంది వచ్చింది అని కేసీఆర్ దుష్ప్రచారం చేయిస్తున్నాడని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కట్టిన కాళేశ్వరం కుంగి పోయి నీళ్ళన్నీ కిందకు పోయాయనీ తెలిపారు. 39 వేల కోట్లు ఖర్చుపెట్టి మిషన్ భగీరథ చేపట్టారని, నీటి నిల్వ కు భిన్నంగా పనులు జరిగి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి నీళ్లు రాకుండా చేసింది కేసీఆర్ కదా అని ప్రశ్నించారు. తెలంగాణా లో మంచినీరు, కరెంటు, రైతు రుణమాఫీ ఇవ్వాలనేది తమ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు.

**మోదీకి విదేశాలు తప్ప ప్రజలు అక్కర్లేదు..**

గడిచిన పది సంవత్సరాల్లో దేశాన్ని పాలించిన ప్రధాని మోదీ తరచూ విదేశాలు తిరిగి ప్రజల కష్టాలు మర్చిపోయారని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఇచ్చింది ఏమీలేదనీ తెలిపారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కేంద్రం ఏ ఒక్కటీ నెరవేర్చలేదనీ అన్నారు. కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీపై ఆయన అవాకులు చెవాకులు పేలుతున్నారనీ.. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ మూడోసారి ప్రధానమంత్రి కావాలని ఉవ్విళ్లూరుతున్నాడనీ, ప్రజలు అలా జరగబోనివ్వరని తెలిపారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**మా ప్రాజెక్టులతోనే కేసీఆర్ కరెంట్ ఇచ్చాడు..: భట్టి**

కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు ఉండదని చెపుతున్నారనీ, కేసీఆర్ పదేళ్లు పాలన చేసినప్పుడు కూడా ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులతోనే కరెంటు ఇచ్చాడని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్ర సంపద ప్రజలకే పంచాలని ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల అనంతరం ఇందిరమ్మ ఇళ్ల కోసం నిధులు మంజూరు చేస్తాం అని ప్రకటించారు. బీజేపీ, బీఆర్ ఎస్ కు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. అందరూ.. హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో.. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీపీఐ, సీపీఎం రాష్ట్ర నేతలు బాగం హేమంతరావు, పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడపడుచులందరికీ అండగా ఉంటాం

**–రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ..మహిళా కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి పొంగులేటి**





**ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్:–**

రాష్ట్రంలోని ఆడపడుచులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ జిల్లా స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి ప్రసంగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్ నా అక్క చెల్లెళ్ల కోసం అందజేస్తున్నామని అన్నారు. బీజేపీ మతం, ప్రాంత విద్వేషాలు రెచ్చగొడుతోందని విమర్శించారు. రాముడి పేరిట రాజకీయాలు మొదలెట్టిందని తెలిపారు.

**రాజ్యాంగం మనకు పవిత్ర గ్రంథం..**

మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుటిలయత్నం చేస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ముస్లిం, హిందూ, క్రైస్తవులకు మూడు పవిత్ర గ్రంథాలు ఉన్నట్లుగానే భారత ప్రజలందరికీ రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథంగా ఉందని అన్నారు. మళ్లీ గనక బీజేపీ ప్రభుత్వం వస్తే.. నియంత పాలన ఉంటుందని అన్నారు. అందరూ హస్తం గుర్తుపై ఓటేసి.. ఇక్కడ రఘురాం రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అలాగే..భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ఎంపికలో మన రఘురాం రెడ్డి పాత్ర ఉండేలా విజయం అందించాలని కోరారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన.. జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాన్ కడతా.. వ్యూహాలను తిప్పి కొడతా



**ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్.**

తమలపాకు చేతపట్టి.. చక్కగా చివరలు కత్తిరించి.. సున్నం పూసి.. వక్కలు వేసి ఆహా.. కిల్లీ మస్త్ అనేట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ పాన్ షాప్ లో ఇలా అబ్బుర పరిచారు. సోమవారం రాత్రి నగరంలోని తుమ్మల గడ్డ సెంటర్ లో మైనారిటీల సమ్మేళనానికి వస్తూ.. రోడ్డు వెంట ఉన్న మదీనా పాన్ షాప్ నకు వెళ్లారు. భాయ్.. ఎలా ఉన్నారు అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ.. కౌంటర్ టేబుల్ వద్ద తమలపాకు తీసుకొని స్వయంగా ఓ పాన్ కట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు. సంక్షేమ పాలనకు అడ్డు వచ్చే విపక్షాల వారిని నిలువరిద్దామని సందేశం ఇచ్చారు. మంత్రి వెంట మైనారిటీ నాయకులు ఎండీ. ముస్తఫా, మియా భాయ్ తదితరులు ఉన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలంటే బలరాం నాయక్ ని అత్యధికమెజార్టీతో గెలిపించాలి!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**

కామేపల్లి మండలంలో కొత్తలింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ బహిరంగ సభలో శ్రీ పోరిక బలరామ్ నాయక్ మహబాద్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ గారు భారత దేశంలో గెలవ బోతున్నారు, ఇండియా కూటమి గెలుస్తుంది. నన్ను గెలిపించండి తుమ్మల గారు, సీతక్క గారు, కనకన్న గారి ఆశీస్సులతో పనిచేస్తాను. దేశంలో కాంగ్రెస్ రాగానే 100 రోజులు ఉపాధి హామీ పని కల్పించి 400 ఇస్తారు. ఆగస్టు 15 కల్లా రైతు బంధు వస్తుంది. లంబాడాలను %ా% లుగా చేర్చింది ఇందిరమ్మ కాదా, పోడు పట్టాలు, అర్టిఐ యాక్ట్ తెచ్చింది కాంగ్రెస్. బిజెపితెచ్చింది జీఎస్టీ నోట్ల మార్పిడి. పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు విపరీతంగా పెరిగినవి. కాంగ్రెస్ పార్టీ సిలిండర్ కు 500సబ్సిడీ ఇస్తుంది. కెసిఆర్ విద్యార్థులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి మోసం చేశాడు బీజేపీ టిఆర్ఎస్ఇద్దరు ఒకటే ఇద్దరు కలిసి ప్రజలను మోసం చేశారు. కేంద్రంలో ఇండియా కూటమి తప్పకుండా గెలుస్తుంది మీ అందరికి ఇండ్లు తదితర సౌకర్యాలు కల్పిస్తాము. నాకు ఓటు వేస్తె రాహుల్ గాంధీ గార్ని వేసినట్లే శ్రీమతి ధనసరి అనసూర్య సీతక్క మంత్రి గారు మాట్లాడుతూ, బలరామ్ నాయక్ గారు రాష్ట్రంలోనే అత్యంత మెజార్టీగా గెలుస్తారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. బాలరామ్ గారు మంత్రి అవుతారు. రాహుల్ గాంధీ గారు పేదల పక్షాన వున్నారు. బీజేపీ ఉద్యోగాలు ఇవ్వకుండా పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తూ జీస్ట్ తెచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. రాములు వారి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నారు. భద్రాచలం రాములువారికి ఆలయ అభివృద్ధి కి ఈ బీజేపీ ఏమైనా డబ్బులు ఇచ్చిందా. కాంగ్రెస్ పార్టీ పేదోళ్లకు ఉపాధి హామీ పనులు, అంగన్ వాడీ సెంటర్లు పోడు భూమి పట్టాలు, ఇలా ఎన్నో పథకాలు ఇచ్చింది. బీజేపీ కులం పేరుతా మతం పేరుతా మణుధర్మం ఏర్పాటు చేయాలని చూస్తుంది అంటే పేదలను కాలి క్రింద త్రొక్కి పెట్టడం. కరోనా వస్తే గంటలు మ్రోగించంచండి దాని వల్ల ఏమి ఒరుగుతుంది. పేదలకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తే కెసిఆర్ దీన్ని దిక్కుమాలిన పథకం అంటాడు ఆయన ఎవరికి ఏమి చేసిండు. పేదల గొంతుకయ్ పోరాడుతున్న రాహుల్ గాంధీ గారిని గెలిపించుకుందాము. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మంత్రి గారు మాట్లాడుతూ, మొదటి లిస్టులో బాలరామ్ నాయక్ గారి పేరును సోనియా గాంధీ గారు ప్రకటించారు. హిందువులను ముస్లిం లను వేరు చేసే బీజేపీ పార్టీని ఓడించాటానికే కాంగ్రెస్ ఎర్రా జెండా పార్టీలు కలసినవి. ఆదివాసీలు లంబాడాలు కలసి వున్న మన రాష్ట్రంలో బాలరామ్ నాయక్ గారిని భారీ మెజార్టీ తో గెలిపించండి. మీకు ఏది కావాలాన్నా సీతక్క వుంది, నేను వున్నాను. సీతారామ ప్రాజెక్ట్ ఆగస్ట్ 15కల్లా ప్రారంభం చేసి మీకు నీళ్లు ఇప్పిస్తాను. రాష్ట్రంలో ఎన్ని అప్పులున్నా మీకు రావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తాము. రేపటి నుండి రైతు బంధు వస్తాయి. ఉద్యోగస్తులకు, వృద్దాప్య పెన్షన్లు సమయానికి రాలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సకాలంలో ఇస్తున్నాము. పేదలకోసం పని చేస్తున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారిని బలపరచాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి.పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. డి సిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమిని గెలిపించండి

# బిజెపిని తరిమి కొట్టండి సిపిఐ



**ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్.**

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ని గెలిపించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఈరోజు స్థానిక చిరువేపా కలసి ప్రచారం నిర్వహించారు ఈరోజు పేద దళితులు ఎస్సీ ఎస్టీ మైనార్టీలు బతకాలన్న దేశంలో ఉండాలన్న రిజర్వేషన్ కావాలన్నా రాజ్యాంగాన్ని కాపాడాలన్న బిజెపిని తరిమికొట్టాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం అన్నారు ఆరు నెలలకు ఒకసారి వచ్చి కనబడి పోయేటోలు కాకుండా నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు నిత్యం జనం లో ఉండి ప్రజల కోసం పనిచేసే సిపిఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి చేతి గుర్తుకు ఓటేయాలని చెప్పి సలాం డిమాండ్ చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సాంబశివరెడ్డి జాల నరసింహారావు ఎస్.కె రెహమాన్ శ్రీదేవి లాలు సాయి దుర్గానాథ్ ఎండి రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో వడగళ్ల వాన



**వైరా. ఏనుకూరు. సూర్య మేజర్ న్యూస్:–**

ఏన్కూరు.....మండలంలో సోమవారం సాయంత్రం వడగళ్ల వాన కురిసింది. సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో గాలి వానతో పాటు వడగండ్లు పడ్డాయి. నెల రోజులుగా ఎండ వేడితో ఉక్కిరి బిక్కిరికి గురైన ప్రజలు సోమవారం కురిసిన వానతో కొంత ఉపశమనం పొందారు. గాలివాన కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

# మా మామగారు మాటిచ్చారంటే.. శాసనమే

**– సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత**




**ఖమ్మం: సూర్య మేజర్ న్యూస్.**

లిమా మామయ్య రఘురాం రెడ్డి గారు చాలా పట్టుదల గలవారు. ఏదైనా పని మొదలుపెట్టారంటే.. 100% దానిని పూర్తి చేస్తారు. ఆయన మాటిచ్చారంటే అది..కచ్చితంగా అవుతుంది" అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పెద్దకోడలు, సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత అన్నారు. సోమవారం నగరంలోని ప్రసాద్ హైట్స్ రెసిడెన్సీ అసోసియేషన్ సమావేశానికి హాజరై.. మాట్లాడారు. నిత్యం ప్రజా సేవ చేయాలని మామగారు ఆలోచిస్తున్నారని.. అందరూ ఓటు వేసి మెజారిటీ అందించాలని కోరారు.

# హక్కులు కాపాడబడాలంటే బీజేపీ ఓడాలి..

## –ఇండియా కూటమికే మాస్‌లైన్ మద్దతు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే6) మండలంలోని ప్రజల హక్కులు కాపాడబడాలంటే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ఓడాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. సోమవారం కారేపల్లి మండలం టేకులగూడెం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస, సంఘ్ పరివార శక్తులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, చరిత్రకారులు, లౌకికవాదులకు వ్యతిరేకమైన చర్యలను చేపట్టి విధ్వంస రచనకు పూనుకున్నదని విమర్శించారు.ప్రశ్నించేవారిని కేసులో ఇరికించి జైళ్లల్లో మగ్గేలా రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాల నేతలకు ఈడీ, సీబీఐ,ఐటీ సంస్థలను ఉసికొల్పుతుందని,బీజేపీ చేరిన వారికి క్లీన్ చీట్ ఇస్తూ రాజ్యాంగాన్ని పరిహసిస్తుందన్నారు. బీజేపీ దాని మిత్రపక్షాలను ఓడిరచడానికి ఇండియా కూటమికి మాస్ మద్దతు ఇస్తుందని ఇండియా కూటమీ అభ్యర్థులకు ఓటేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, డివిజన్ కార్యదర్శి టీ.జాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్,సహాయ కార్యదర్శి ఎన్వీ. రాకేష్,నాయకులు బిక్కసాని భాస్కర్‌రావు.సురపాక అనసూయ, గుమ్మడి సరోజిని,రంగ్యా,లఘుపతి, కనకరాజు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి కోసం బిజెపికి ఓటేయ్యాలి

## – భారతీ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ మదన్ లాల్,జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**




: అభివృద్ధి ఉపాధి కోసం యువత బిజెపికి ఓటేయాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ మదన్ లాల్ ,జిల్లా అధ్యక్షులు ఆనంతు ఉపేందర్ గౌడ్ లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఎంపీగా గెలిచి యువతకు నామాలు పెట్టడం తప్ప నామా చేసింది శూన్యం అన్నారు. 11 రాష్ట్రాల్లో వ్యాపారాలు పారిశ్రామిక వేత్త అయిన నామా నాగేశ్వరరావు యువతకి చేసింది ఏమీ లేదన్నారు. జిల్లాలో అనేకమంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉండగా ముగ్గురు మంత్రులు నాకు కావాలి, నాకు కావాలని కొట్లాడుతుంటే బెంగళూరులో వ్యాపారం చేసే వ్యక్తిని తీసుకొచ్చి, కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. వారి వ్యాపారాలు చేసుకోవడానికి, ఆస్తులు పెంచుకోవడానికి తప్ప సేవ చేయడానికి రాలేదని యువత గమనించాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టి 100 రోజుల్లో అభివృద్ధి చేస్తామని, పింఛన్ 4వేలకు పెంచుతామని, మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని, రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సౌమ్యుడు, యువత ఉపాధి కోసం, ఖమ్మం జిల్లాను అభివృద్ధి పరిచేందుకు వచ్చిన అభ్యర్థిగా గుర్తించి, మోడీ ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసేందుకు బిజెపికి ఓటేసి తాండ్ర ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ యువత ఒకసారి ఆలోచన చేయాలన్నారు. బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పార్టీ లు ఖమ్మం జిల్లా ను ఏమి అభివృద్ధి చేయలేదని ,రెండు పార్టీలు అవినీతి తో కూరుకుపోయాయని, విమర్శించారు.తాండ్ర వినోద్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి భానోత్ పృథ్వి రాథోడ్, రుద్రగాని మాధవ్ గౌడ్, గుగులోతు హుస్సేన్ నాయక్, బట్టు రాహుల్ నాయక్, ఎలిసెట్టి మణికంఠం, మహేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 108వాహనంలో డెలివరీ అయిన మహిళ..

## –ఆసుపత్రికి తరలిస్తుండగా దారి మధ్యలో ప్రసవం..

## –సునాయాసంగా డెలివరీ చేసిన108 సిబ్బంది.., –తల్లి బిడ్డ క్షేమం......

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే6)మండలంలోని పాటిమీదగుంపు గ్రామానికి చెందిన జమున ముందు సూలాలతో పురిటి నొప్పులు వస్తున్నాయని 108 వాహనానికి సమాచారం ఇవ్వగా స్పందించిన 108 వాహన సిబ్బంది నిండు గర్భిణీని తమ వాహనంలో తీసుకొని వెళుతున్న క్రమంలో దారి మధ్యలో డెలివరీ అయ్యి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది.సోమవారం సింగరేణి మండల పరిధిలోని పాటిమీదిగుంపు గ్రామానికి చెందిన నున్సావత్ జమున నిండు నెలలతో నొప్పులు వస్తున్నాయని కుటుంబ సభ్యులు108 సమాచారం ఇవ్వగా చీమలపాడు గ్రామం దాటిన తర్వాత వాహనంలోనే బిడ్డకు జన్మనిచ్చింది.108 సిబ్బంది సహకరించి సపర్యలు చేసి తల్లి బిడ్డలను చికిత్స నిమిత్తం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. జమునకు తొలి కాన్పులో పాప పుట్టగా రెండవ కాన్పులో బాబు పుట్టడంతో తండ్రి వెంకటేష్ తోపాటు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.108 సిబ్బంది ఈఎం టి కొత్తపల్లి సతీష్,పైలెట్ కోయ రవీందర్ లు సమయస్ఫూర్తితో సహకరించి గమ్యస్థానం చేర్చారు.డెలివరీకి సహకరించిన108 సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

# నీటి కోసం వెళ్లి...

# చెరువు గాడిలో ఇరుక్కపోయేే

## –రెండు రోజులు నరకయాతన పడిన గేదె

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



వేసవిలో గొంతు తడుపుకునేందుకు వెళ్లి... చెరువు గాడిలో ఇరుక్కపోయి రెండు రోజుల పాటు నరకయాతన పడ్డ ఘటన మండలం లో చోటు చేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం చెరువు లో రైతులు తీసిన గాడి కాలువ లో ఓ గేదె ఇరుక్కపోయింది. మంగాపురంతండా రైతు కు చెందిన గేదె రెండు రోజుల క్రితం చెరువు సమీపంలో మేతకు వెళ్లింది.ఎండ తీవ్రత వలన చెరువులో ఉన్న కొద్దిపాటి తాగునీటి తో గొంతు తడుపుకునేందుకు పొరపాటు న చెరువులో కి దిగింది.వచ్చేటప్పుడు చెరువులో రైతులు బావిలోకి నీటిని తరలించేందుకు తీసిన గాడి(కాలువ) లో ప్రమాదవశాత్తు ఇరుక్కపోయింది.ఆ ప్రాంతం వైపు ఎవరూ వెళకపోవటంతో రెండు రోజుల వరకు చూడలేదు. దీంతో గేదె రెండు రోజులుగా గాడిలు నుంచి బయటకు రాలేక నానా అవస్థలు పడింది.చివరకు గాడిలోని ఉండిపోయింది. సోమవారం గ్రామానికి చెందిన రైతులు గమనించి ఎట్టకేరకు తాళ్లు కట్టి బయటకు తీశారు. దీంతో గేదె ఊపిరి పీల్చుకుంది.

# రఘురాం రెడ్డి విజయం కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని 14వ వార్డు గాంధీనగర్ నందు కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, పింగుల సామ్యూల్, దొడ్డకుల గోపాలరావు, సిపిఐ తడికమళ్ళ యోబు, నిమ్మటూరి రామకృష్ణ, ఐ శ్రీనివాసరావు , జీవన్ పాల్గొన్నారు

# వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు

**వైరా.సూర్యమేజర్ న్యూస్ః–**






ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రాల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వేడుకల్లో కెవికె రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ స్వర్ణలత ఏడి హేమంత్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర కృషి విజ్ఞాన కేంద్రాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ స్వర్ణలత అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగకరమైన అన్నారు వ్యవసాయ ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు నూతన విత్తన విధానం పంటల సాగుపై రైతులకు వ్యవహరించారు వాతావరణానికి అనుకూలంగా పంటలు సాగు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల కె.వి.కె నిర్వాహకులు లక్ష్మీనారాయణమ్మ రవికుమార్ రైతు ప్రతినిధులు రాణా ప్రతాప్ దేశి రాఘవయ్య రైతులు సైంటిస్టులు పాల్గొన్నారు.

# వైరా మండల కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా

## -చింత నిప్పు మాధవరావు నియామకం



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు-**

ఖమ్మం జిల్లా వైరా మండలం నారపునేనిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింత నిప్పు మాధవరావు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించారు నియామక ఉత్తర్వులను జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మాధవరావును జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కన్వీనర్ దాసరి డానియల్ వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి అభినందించారు ఈ సందర్భంగా మాధవరావు మాటాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో కిసాన్ కాంగ్రెస్ ను బలోపేతం చేస్తామని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు రైతులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు మాధవరావు నియామకం పట్ల ఎంపీటీసీ మట్టూర్ కృష్ణారావు పొదిలి హరినాథ్ పమ్మి అశోక్ ఏదునూరు సీతారాములు అభినందనలు తెలిపారు.

# నేడు ఖమ్మానికి విక్టరీ వెంకటేష్ రాక...!



**ఖమ్మం :సూర్యమేజర్ న్యూస్:ు-**

సినీ హీరో విక్టరీ వెంకటేష్ ఈ నెల 7వ తేదీన మంగళ వారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రామసహాయం రఘు రాం రెడ్డి కి వియ్యంకుడు కావడంతో ఆయన గెలుపు కోసం ప్రచారం చేసేందుకు వస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటలకు ఖమ్మం మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగే రోడ్ షో లో పాల్గొంటారన్నారు. అనంతరం రాత్రి 8గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్ లో జరిగే పుర ప్రముఖుల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకటేష్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వెంకటేష్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రైవేట్ పార్ట్‌కు బాల్ తగలడంతో బాలుడి మృతి

పుణె: క్రికెట్ ఆడుతుండగా బాల్ ప్రైవేట్ పార్ట్‌కు తగలడంతో 11 ఏళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన పూణేలోని లోహెగావ్ ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. .లోహెగావ్‌కు చెందిన శంభు కాళిదాస్ అలియాస్ శౌర్య తన స్నేహితులతో కలిసి క్రికిట్ ఆడడానికి వెళ్లాడు. ఆటలో భాగంగా శౌర్య బౌలింగ్ చేస్తుండగా మరో బాలుడు బ్యాటింగ్ చేస్తున్నాడు. వేగంగా వచ్చిన బంతి బాలుడి ప్రైవేటు పార్టులో బలంగా తాకడంతో అతడు కుప్పకూలి, అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.

ఈ హఠాత్పరిణామంతో భయాందోళనకు గురైన అతడి స్నేహితులు బాలుడిని మామూలు స్థితికి తీసుకురావడానికి ప్రయత్నించారు. వెంటనే స్పందించిన చుట్టుపక్కలవారు అతనిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బాలుడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. బాలుడు ప్రమాదవశాత్తూ మరణించినట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

## -జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ విపి గౌతమ్





**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు-**

ఖమ్మం, మే 6: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో అన్ని జాగ్రత్తగా తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి సోమవారం పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరుపుతారని అన్నారు. ఖమ్మం జిల్లాలో పోలింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాలు, మైక్రో పరిశీలకులు, పోలీస్, సెక్టార్ అధికారులు, ఎన్నికల వీధుల్లో ఉన్న ఇతర అధికారులు, సిబ్బంది, ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కాగా, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు శుక్రవారం నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# నామ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**



కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. మండలంలోని గ్రామాలలో గ్రామస్తులతో సమావేశమై ఓట్లను అభ్యర్థించారు సండ్ర వెంకటవీరయ్య .మండలం లోని కిష్టారం, గౌరిగూడెం, కొత్తూరు, సదాశివునిపాలెం గ్రామలలో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సండ్ర వెంకట వీరయ్య పాల్గొని కారు గుర్తుపై ఓటు వేసి ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మొద్దన్నారు. మరోసారి నామ నాగేశ్వరావు ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కూసంపూడి రామారావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మందపాటి చెన్నారెడ్డి, మందపాటి ప్రసాద్ రెడ్ది, సాంబశివ రెడ్డి, శివ రాంబాబు, మురళీ కృష్ణ, సీతయ్య, గాంధీ, వాసం శ్రీను, రామకృష్ణ, ఎంపీటీసీ పాలకుర్తి సునీతరాజు సొసైటీ అధ్యక్షులు మామిడిపల్లి కృష్ణయ్య కృష్ణయ్య కొడిమల్ల అప్పారావు జవ్వాజి అప్పారావు బొంతు నరేంద్ర నరసింహారావు శెట్టి మాల నారాయణ వాడపల్లి అప్పారావు నక్క రాములు నక్క సుందరం మోరంపూడి కృష్ణ నరుకుల్ల హరిబాబు జంగం రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

## - ప్రసాద్ హైట్స్ అసోసియేషన్ సమ్మేళనంలో రఘురాం రెడ్డి

**ఖమ్మం:సూర్యమేజర్ న్యూస్:ు-**






కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదపు టంచున పడిందని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. నగరంలోని ప్రసాద్ హైట్స్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ.. రాములోరు, అయోధ్య అంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టడం బాధాకరమన్నారు. కేంద్రం గ్యాస్, పెట్రోలు, డీజీల్ ఇతర నిత్యావసర ధరలన్నీ విపరీతంగా పెంచి సామాన్యులను ఇబ్బంది పెడుతోందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, అసోసియేషన్ నుంచి కిలారు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.